నేడు వన్ కె రన్

ఏలూరు అర్బన్ :ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో కక్షిదారులకు మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారం అనే అంశంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల కలిగే ఉపయోగాలపై వివరించినట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా కోర్ట్ ప్రాంగణం నుంచి వన్-కె వాక్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు కోర్టుల పరిధిలోని న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, పోలీస్ సిబ్బంది, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి ఉన్న ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడో అదనపు జిల్లా జడ్జి వై.శ్రీనివాసరావు, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు.

గిరిజనుల భూముల జోలికొస్తే..

ఖబడ్దార్

వివాదాస్పద ఎల్‌టిఆర్ భూముల సేకరణ తగదు

మిగులు భూముల వెయ్యి ఎకరాలు కాకి ఎత్తికెళ్లిందా

కౌలు కింద ప్రతియేటా రూ.పది కోట్లు ఎవరికి వెళ్తుంది

తేల్చాల్సిన బాధ్యత కలెక్టర్, ఎంఎల్‌ఎలదే

బుట్టాయగూడెంలో డిగ్రీ కాలేజీ, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

భూముల్లో జెండా పాతి నినదిస్తున్న సిపిఎంరాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, నేతలు, గిరిజనులు

ప్రజాశకి - ఏలూరు ప్రతినిధి, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం

బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న ఎల్‌టిఆర్ భూముల జోలికొస్తే ఖబడ్దార్ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలవరం నిర్వాసితుల పేరుతో తలెత్తుతున్న భూసమస్యలపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర నేతలు మంతెన సీతారాం, అశోక్, జిల్లా కార్యదర్శి ఎ.రవి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి, నాయకుల బృందం గురువారం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించింది. ఉదయం పది గంటలకు జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం పంచాయతీ బర్రింకలపాడు చేరుకుని అక్కడున్న 22 ఎకరాల ఎల్‌టిఆర్ భూములను పరిశీలించారు. అధికారులు ఏవిధంగా ఇబ్బంది పెడుతున్నారో అక్కడ స్థానిక గిరిజనులు సిపిఎం నాయకులకు వివరించారు. భూములను సాగు చేయడంతోపాటు పట్టాలు వచ్చే వరకు పోరాటం చేయాలని గిరిజనులకు నాయకులు తెలిపారు. అక్కడి నుంచి పి.అంకంపాలెం చేరుకుని గ్రామంలో గతంలో పోలవరం నిర్వాసితుల కోసం సేకరించి మిగిలి ఉన్న భూములను పరిశీలించారు. ఈ భూములను పోలవరం నిర్వాసితులకైనా ఇవ్వాలి, గిరిజనులకైనా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎర్రజెండా పాతారు. అనంతరం పి.అంకంపాలెం గ్రామంలో నిర్వాసితులనుద్దేశించి మాట్లాడారు. 2017లో భూసేకరణలో భాగంగా అదనంగా వెయ్యి ఎకరాలు సేకరించి ఇవ్వలేదన్నారు. ఆ భూములపై ఏడాదికి రూ.పది కోట్లు కౌలు రూపంలో ఎవరు తీసుకుంటున్నారో తేల్చాలన్నారు. ఎంఎల్ఎకు, కలెక్టర్‌కు ఈ విషయంలో బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఈ భూములు ఎవరి చేతుల్లో ఉన్నాయో వెంటనే తేల్చి అవసరమైతే వారిపై కేసులు పెట్టాలన్నారు. పేదలకు పంచే వరకూ స్థానిక ఎంఎల్ఎ బాధ్యత వహించాలన్నారు. వేరే ప్రాంతం నుంచి వచ్చే నిర్వాసితులకు ఎల్‌టిఆర్ భూములు ఇవ్వడం తప్పన్నారు.

గిరిజనులనుద్దేశించి మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

భూపోరాటం చేస్తున్న గిరిజనులకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. అనంతరం బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం చేరుకుని గిరిజనుల సాగులో ఉన్న 16 ఎకరాలు, మరో తొమ్మిది ఎకరాల భూములను పరిశీలించారు. ఆ భూములను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని గిరిజనులు నాయకులకు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గొద్దని, భూములు సాగు చేయడంతో పాటు పట్టాలు సాధించుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. అక్కడి నుంచి ఏజెన్సీ శివారు గ్రామమైన ఇనుమూరు వెళ్లి అక్కడ గిరిజనులు పోరాడి సాధించుకున్న భూములను పరిశీలించి అంతా కలిసికట్టుగా పోరాడాలని సూచించారు. అనంతరం మండల కేంద్రం బుట్టాయగూడెం చేరుకుని గడిచిన పదేళ్లుగా నిర్మాణంలో ఉన్న డిగ్రీ కాలేజీ భవనాన్ని, 2021లో ప్రారంభించి ఇప్పటికీ పూర్తి చేయని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్య, వైద్యం కోసం ఏజెన్సీ ప్రాంతంలో చేపట్టిన డిగ్రీ కాలేజీ, ఆసుపత్రి నిర్మాణాలను మధ్యలోనే వదిలేయడం దారుణమన్నారు. రెండో అంతస్తులో సెంట్రింగ్ కట్టి ఇప్పటికీ శ్లాబ్ పోయలేదన్నారు. శ్లాబ్‌లోంచి ఇప్పుడే నీరు కారుతుందన్నారు. పనులపై క్వాలిటీ చెక్ చేసి ఆ భవనాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇదే మండలంలో నిర్వాసిత కాలనీలు నిర్మించి ఆ ఇళ్ల ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. అవన్నీ పాడైపోయాయని, ప్రజల సంపదను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు తెల్లం రామకృష్ణ, తెల్లం దుర్గారావు, ఎం.జీవరత్నం, యర్రంశెట్టి నాగేంద్ర, ధర్మల రమేష్, మడివి దుర్గారావు, అందుగుల ఫ్రాన్సిస్, గుడిశె వెంకట్రావు, పల్లంట్ల మంగరాజు, కారెం భాస్కరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

జనసేన నేతలను ఆహ్వానిస్తున్న శ్రీనివాసరావు

జనసేన నేతలు సిపిఎం సంఘాల్లో చేరిక..

జీలుగుమిల్లి మండలంలోని జనసేన నాయకులు రూప సత్యనారాయణ, శాకమూడి సాయి, రాఘవరాజు రామ్‌ప్రసాద్, మేకల బాబూరావు, కొండపల్లి అంజి, వడ్డు రాము సిపిఎం ప్రజాసంఘాల్లో చేరారు. వారికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎర్రకండువా వేసి ఆహ్వానించారు.

నేతలకు పనులు వివరిస్తున్న అధికారులు

ప్రాజెక్టును సందర్శించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టును సిపిఎం బృందం గురువారం సందర్శించింది. తొలుత పోలవరం ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ ఎఇఇ చిరంజీవి ద్వారా ప్రాజెక్టులో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు స్పిల్వే మీదుగా ఎగువ కాపర్ డ్యామ్ వద్దకు చేరుకుని డయాఫ్రం వాల్ పనులను పరిశీలించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లాకు బయలుదేరి వెళ్లారు.

వరద గోదావరి ఉరకలు

ప్రాజెక్టు నుండి 2,86,205 క్యూసెక్కుల జలాలు విడుదల

కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు ప్రత్యేక అధికారులు

ప్రజాశక్తి - పోలవరం

పోలవరంలో గోదావరి వరద నీటిమట్టం గురువారం సాయంత్రానికి వేగంగా పెరుగుతోంది. ఎగువ రాష్ట్రాలు, ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ఉపనదులు పొంగడం, కొండవాగుల ఉధృతితో గోదావరిలో వరద నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 26.5 అడుగులకు చేరుకుంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్వేలోకి చేరిన 2,86,205 క్యూసెక్కుల అదనపు జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు స్పిల్వే ఎగువన 28.700 మీటర్లు, దిగువన 19.200 మీటర్లు, ఎగువ కాపర్‌డ్యామ్‌కు ఎగువన 28.900 మీటర్లు, దిగువ కాపర్ డ్యామ్‌కు దిగువన 18.350 మీటర్లు, ఎగువ, దిగువ కాపర్ డ్యామ్‌ల మధ్య 15.800 మీటర్లు నీటిమట్టం నమోదైంది. ప్రాజెక్ట్ దిగువన 7.30 మీటర్లు నీటిమట్టం నమోదైందని సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు.

వేలేరుపాడు రూరల్: వరద గోదావరి మండల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. దీంతో రుద్రంకోట, రేపాకగొమ్ము, తాట్కూరుగొమ్ము తదితర గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు రెండు, మూడు రోజులుగా ఇళ్లలోని సామగ్రిని సొంత ఖర్చులతో ఆటోలు, ట్రాక్టర్లపై మెరక ప్రాంతాలకు, గ్రామాలకు తరలిస్తున్నారు.

పోలవరం ఫెర్రీ రేవు వద్ద వరద ఉధృతి

కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు ప్రత్యేకాధికారులు

ఏలూరు: గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అందరిని అప్రమత్తం చేయాలన్నారు. బలహీనంగా ఉన్న కాలువలు, నదీ పరీవాహక ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వేలేరుపాడు మండలానికి డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి జితేంద్ర, కుక్కునూరు మండలానికి జెడ్‌పి సిఇఒ శ్రీహరి, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి అన్సారీలను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు.

మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించాలి

మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

డొక్కా సీతమ్మ బడి భోజనంలో నాణ్యమైన పౌష్టిహారాన్ని అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడులోని ఎస్ఆర్ఆర్ బాలుర పాఠశాలలో 'మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అనంతరం విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతోపాటు, పౌష్టికాహార లోపం లేకుండా నాణ్యమైన భోజనాన్ని అందిస్తుందని తెలిపారు. భోజన నాణ్యతలో ఏదైనా లోపాలుంటే వెంటనే తన దృష్టికిగాని, సబ్ కలెక్టర్, తహశీల్దార్ దృష్టికిగాని తీసుకొస్తే సంబంధిత ఏజెన్సీపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ శ్రీహరి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, ఎంఇఒ జమలయ్య, వేములపండు శ్రీనివాస్, జెడ్‌పిటిసి కృష్ణంరాజు, కౌన్సిలర్ కందుల సత్యనారాయణ, తహశీల్దార్ బద్రు, పాఠశాల కమిటీ ఛైర్మన్ లక్ష్మి, ఏరియా హాస్పిటల్ కమిటీ సభ్యులు కె.దుర్గ పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి

రైతులకు ఎల్లవేళలా సేవలందించాలి

నారాయణపురం సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారంలో ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని

ప్రజాశక్తి - ఉంగుటూరు

త్రిసభ్య కమిటీ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, మెరుగైన సేవలందించాలని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. ది.చేబ్రోలు విశాల సహకార సంఘం (నారాయణపురం సొసైటీ) పర్సన్ ఇన్‌ఛార్జిగా కడియాల రవిశంకర్, పర్సన్స్‌గా గౌతు బాల భాస్కర్, బొట్టా దుర్గారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా గన్ని వీరాంజనేయులు విచ్చేసి మాట్లాడారు. ఈ సొసైటీ తన పరిధిలోని దాదాపు 18 గ్రామాల్లో రైతులకు ఎరువులు, పురుగుమందులు, రుణాలు అందించడంలో జిల్లాకు ఆదర్శనీయంగా ఉందన్నారు. దాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు.



పాలకవర్గాన్ని సత్కరించిన గన్ని, ఎంఎల్ఎలు

ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ దేశానికి రైతే వెన్నెముక అని, వారికి సేవచేసే భాగ్యం కలగడం కమిటీ అదృష్టమన్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు నెక్కలపూడి సత్యనారాయణ, టిడిపి మండలాధ్యక్షుడు వేములపల్లి సుధీర్, జనసేన గణపవరం ఇన్‌ఛార్జి వంగా రఘు పాల్గొన్నారు.

సుస్మిత ఫర్నీచర్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం

సుమారు రూ.10 కోట్లు మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు నగరంలోని కొత్తూరు రోడ్డులో వంగాయగూడెం కేన్సర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న పరుపుల కంపెనీలో గురువారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సుమారు రూ.10 కోట్లు మేర ఆస్తి నష్టం జరిగిందని అంచనా. కార్మికులు పని చేసే సమయం కాకపోవటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది సుమారు మూడు గంటలు శ్రమించి మంటలను అదుపు చేశారు. వివరాల్లోకెళ్తే సుస్మిత ఫర్నీచర్ కుషనింగ్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీని సుమారు మూడు సంవత్సరాల క్రితం అక్కడ ఏర్పాటు చేశారు. పరుపులను తయారు చేయడంతోపాటు పరుపులకు వాడే ఫోమ్ మెటీరియల్ కూడా అక్కడే తయారు చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సుమారు 50 మంది కార్మికులు అక్కడ పని చేస్తూ ఉంటారు. రాత్రి సమయంలో కేవలం ఒక్క వాచ్‌మెన్ మాత్రమే ఉంటారు. భారీ మిషనరీతో అక్కడ పనిచేసే పరిస్థితులు ఉండటంతో ప్రతిరోజూ ఉదయమే ఎసిలను ఆన్ చేస్తారు. కార్మికులు తొమ్మిది గంటలకు వచ్చి మిషనరీ ఆన్ చేసే సమయానికి మిషనరీ వేడిగా లేకుండా ఉండటం దీని ఉద్దేశం. అలానే గురువారం ఉదయం ఆరున్నర గంటలకు వాచ్‌మెన్ ఫ్యాక్టరీలో ఎసిలు ఆన్ చేశారు. ఆయన బయటకు వచ్చిన కొద్దిసేపటికే లోపలి నుంచి భారీ మంటలు రావడాన్ని గమనించిన చుట్టుపక్కల వారు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఏలూరు ఫైర్ స్టేషన్ నుంచి రెండు ఫైర్ ఇంజిన్లు అక్కడికి చేరుకున్నాయి. అయితే అప్పటికే ఫ్యాక్టరీ మొత్తం భారీగా మంటలు వ్యాపించడంతో మంటలను అదుపు చేయడం సాధ్యం కాలేదు. ఏడున్నర గంటల సమయానికి ఏలూరు నుంచి వచ్చిన రెండు ఫైర్ ఇంజన్లలో నీళ్లు అయిపోవడంతో కంపెనీలో ఏర్పాటుచేసిన ఫైర్‌సేఫ్టీ పైపుల ద్వారా కొద్దిసేపు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈలోపు భీమడోలు నుంచి ఒక ఫైర్ ఇంజన్, కైకలూరు నుంచి మరో ఫైర్ ఇంజన్ రావడంతో వాటి సాయంతో మంటలను అదుపు చేశారు. కొద్దిసేపటికే హనుమాన్ జంక్షన్ నుంచి మరో ఫైర్ ఇంజన్ రావడంతో ఎట్టకేలకు మూడు గంటల శ్రమించి మంటలను పూర్తి ఆర్పివేశారు. ఈలోపు మంటల వేడికి ఫ్యాక్టరీ షెడ్‌కు ఉన్న ఐరన్ పైపులు కరిగి మొత్తం ఫ్యాక్టరీ షెడ్డు రూఫ్ కూలిపోయింది. ఫ్యాక్టరీలో రకరకాల కెమికల్స్‌తో కూడిన డ్రమ్ములు, గ్యాస్ సిలిండర్లు ఉన్నప్పటికీ ఎలాంటి పేలుడూ సంభవించలేదు. మూడు రోజుల క్రితం ఫ్యాక్టరీకి కెమికల్స్ చేరుకోవటంతో వాటిని అక్కడే భద్రపర్చారు. మూడు రోజులుగా సుమారు రూ.50 లక్షల విలువైన పరుపులను తయారు చేశామని, అవన్నీ కాలి బూడిదయ్యాయని అక్కడ పనిచేసే వర్కర్లు తెలిపారు.

మంటలను అదుపుచేస్తున్న ఫైర్ సిబ్బంది

పరుపులు తయారు చేసేందుకు వాడే మిషనరీ ఖరీదే అని, మొత్తం నష్టం సుమారు రూ.10 కోట్ల వరకు ఉంటుందని కార్మికులు చెబుతున్నారు. అయితే ఆస్తి నష్టం ఎంత జరిగిందనేది ఇంతవరకు ఒక అంచనాకు రాలేదని ఏలూరు ఫైర్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపారు. ఈ మధ్యకాలంలో ఏలూరు చుట్టుపక్కల ఇంతటి భారీ అగ్ని ప్రమాదం చూడలేదని స్థానికులు చెబుతున్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడిన పొగ ఏలూరు నగరం నలుమూలలకు కన్పించింది. అంతేకాక ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి అర కిలోమీటర్ వరకు పొగ ప్రభావంతో కళ్ళు మండటం, కొంతమంది ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడటం వంటి పరిస్థితులు కన్పించాయి. ఏలూరు డిఎస్‌పి శ్రావణ్‌కుమార్, వన్‌టౌన్ సిఐ సత్యనారాయణ, సిబ్బంది అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సిఫార్సు చేస్తా

ఎపి ఫుడ్ సేఫ్టీ కమిషనర్ విజయ్ ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి - ఉంగుటూరు

అంగన్‌వాడీ కేంద్రాలకూ సన్న బియ్యం పంపిణీ చేసేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని ఎపి ఫుడ్ కమిషనర్ సి హెచ్.విజయ్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మండలంలో కైకరం, నారాయణపురం, ఉంగుటూరు గ్రామాల్లో ఆయన గురువారం సుడిగాలి పర్యటన చేశారు. కైకరంలో 250వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలు, తల్లుల హాజరు పట్టీని పరిశీలించారు. చిన్నారులకు వండిన ఆహార పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆకు కూరలు వండేటప్పుడు కొద్దిగా కొత్తిమీర వేయాలని సూచించారు. అంగన్‌వాడీ వర్కర్ లక్ష్మీకాంతంను ఆయన అభినందించారు. ఉంగుటూరు సెక్టారులో 28 సెంటర్లకుగాను సూపర్‌వైజర్ 8 సెంటర్లు అని తడబడటంతో సిడిపిఒ సునీల్ రాజ్‌శేఖర్ 28 సెంటర్లు ఉన్నాయని కమిషనర్‌కు చెప్పగా వాటిని నెల లోపలే తనిఖీ చేయాలని ఆదేశించారు. చిన్నారుల గులాబీలతో కమిషనర్‌కు స్వాగతం పలికారు. కైకరంలో రేషన్ దుకాణాన్ని పరిశీలించారు. నారాయణపురం జెడ్‌పి హైస్కూల్‌లో మెగా పిటిఎంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు పనులు అప్పగించవద్దని, బాగా చదివించాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్నం భోజన తయారీ వంటశాలను పరిశీలించి రోజూ ఇదే రీతిగా వండుతున్నారా అని వంట ఏజెన్సీలను ఆరా తీశారు. ఉంగుటూరు జెడ్‌పి హైస్కూల్‌ను తనిఖీ చేసి అక్కడ భోజనం చేశారు. ఆయన వెంట భీమడోలు సిడిపిఒ సునీల్‌రాజ్‌శేఖర్, ఉంగుటూరు సర్పంచి బండారు సింధు, ఎంఇఒ రవీంద్రభారతి ఉన్నారు.



వంటలను పరిశీలిస్తున్న ప్రతాప్‌రెడ్డి

సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ పటిష్టతకు చర్యలు

నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

దెందులూరు సమీపంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు గోదావరి జలాలను పంపింగ్ చేసే 150 హెచ్‌పి మోటార్‌ను నూతనంగా బిగిస్తున్నామని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్సిపల్ ఎంఇ సురేంద్రబాబు తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును గురువారం ఎస్ఎంఆర్ పెదబాబు సందర్శించారు. ఈ సంవత్సరం వేసవికాలంలో మంచినీటి కోసం పడిన అవస్థలు రానున్న రోజుల్లో పడకూడదనే ఉద్దేశంతో ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య, నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో గోదావరి జిల్లాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఎప్పటికప్పుడే పర్యవేక్షిస్తూ ముందస్తుగానే చెరువుగట్టు పటిష్టత గురించి చర్యలు తీసుకుంటూ అవసరమైన మోటార్లు, పైపులైన్లు బిగిస్తున్నామని ఎస్ఎంఆర్ పెదబాబు తెలిపారు. గతంలో ఉన్న 150 హెచ్‌పి మోటార్ తరచూ రిపేర్లు వచ్చి పూర్తిగా పాడైపోయిందన్నారు. ఆ స్థానంలో నూతనంగా కొనుగోలు చేసిన మోటార్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఇ నారాయణరావు, పబ్లిక్ హెల్త్ డిఇ ఫణి భూషణ్‌రావు, ఎఇలు సాంబశివరావు, సాయి, తదితరులు ఉన్నారు.

పిల్లల భవిష్యత్తులో తల్లిదండ్రుల పాత్ర కీలకం

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - దెందులూరు

పిల్లలకు ఉజ్వల భవిష్యత్ కల్పించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో ప్రధానమని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. దెందులూరులోని ఎలిమెంటరీ, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రతి తరగతి గదిని సందర్శించారు. విద్యార్థినులతో కరచాలనం చేస్తూ వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు. వారి చదువు పట్ల వారి తల్లిదండ్రులతో కలిసి ఆరా తీశారు. కలెక్టర్ దత్తత తీసుకున్న పిల్లలతోపాటు మిగిలిన విద్యార్థినులకు అందించిన సమగ్ర విద్యాప్రగతి పత్రాల హోలిస్టిక్ కార్డులను పరిశీలించి వారి విద్యాప్రగతి తీరును పరిశీలించారు. ఇంకా మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కష్టపడాలని సూచించారు. విద్యార్థినులతో సెల్ఫీలు తీసుకుని వారిలో ఆనందాన్ని నింపారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినులకు జ్ఞాపికలు అందించారు. విద్యాకమిటీ ఛైర్మన్లు వి.సుబ్బలక్ష్మి, ఇనుముల ఈశ్వర్, ఏలూరు ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్, డిఇఒ ఎం.వెంకట లక్ష్మమ్మ, హెచ్‌ఎం పాకలపాటి శ్రీదేవి, పి.శారదాంబ, ఎంఇఒ ఎవిఎన్‌వి.ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ఎ.శ్రీనివాసరావు, డిసిపిఒ సి హెచ్.సూర్య చక్రవేణి, సిడిపిఒ విజయలక్ష్మి ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలెక్టర్ వెట్రిసెల్వి

కలపర్రు పాఠశాలలో..

పెదపాడు మండలం కలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ గారపాటి రామసీత, ఎంపిడిఒ అమీన జామ, ఎంఇఒ ఎస్.నరసింహామూర్తి, ప్రధానోపాధ్యాయులు కె.భీమయ్య, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్లు బి.రాజేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో గురువారం 13 మంది తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ ఎంబిఎస్‌వి.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టబోయే పిల్లలకు తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధులు రాకుండా ఉండాలంటే పెళ్లి చేసుకోబోయేవారు ముందుగానే కొన్ని రకాల జన్యు పరమైన రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. సలహాల కోసం ఏలూరులోని రెడ్ క్రాస్ తలసేమియా భవనాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్, చిన్నపిల్లల వైద్యులు పిఎఆర్ఎస్ శ్రీనివాస్, డాక్టర్ ఆల్బర్ట్ తలసేమియా చిన్నారులను పరీక్షించి రక్త మార్పిడి చికిత్స చేసి అవసరమైన మందులను సూచించారు. ఈ సందర్భంగా తల సేమియా చిన్నారులకు వారి సహాయకులకు 35 మందికి భోజనాన్ని ఏర్పాటు చేసిన ఆలపాటి నాగేశ్వరరావు ప్రసన్న దంపతులకు డాక్టర్ ప్రసాద్ అభినందనలు తెలిపారు.

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - ఏలూరు

ఉపాధి హామీ కూలీలకు వేతనాలు విడుదల చేయడంలో జాప్యం జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.జీవరత్నం, పి.రామకృష్ణ అన్నారు. స్థానిక అన్నే వెంకటేశ్వరరావు భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయన్నారు. పనులు చేసి రెండు నుంచి మూడు నెలలు కావస్తున్నా నేటికీ కూలీలకు వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం ఉందని ప్రగల్భాలు పలికే నేతలు నేడు పత్రిక ప్రకటనలు చేయటమంటే పేద ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఒకపక్క వ్యవసాయ కూలీల కుటుంబాలు, రోజువారి పని చేసుకునే కుటుంబాలు ఇల్లు గడవడమే కష్టంగా మారిన నేపథ్యంలో ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన వేతన బకాయిలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఒకపక్క కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నామని పత్రికలకు, మీడియాకు ప్రచారం చేస్తుంటే మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు లేవన్నట్లు వచ్చిన నిధులను పక్కదారి పట్టిస్తుందని చెప్పారు. కూలీల వేతనాలను కాంట్రాక్టర్లకు అప్పగించే పని రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ పేదల పక్షాన లేదా కాంట్రాక్టర్ల పక్షాన అనేది స్పష్టంగా కనబడుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక పక్క కూలీలు ఇబ్బందులు పడుతుంటే ఉపాధి హామీ సిబ్బంది జిల్లా, మండల స్థాయి అధికారులు జాబ్ కార్డుల కోసం కూలీల నుంచి డబ్బులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. జిల్లాలో 27 మండలాల్లోనూ ఇదే తంతు నడుస్తుందని దీనిపై సమగ్ర దర్యాప్తు జిల్లా ఉన్నతాధికారులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటానికి సన్నద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సత్యనారాయణ, మహంకాళి, తదితరులు పాల్గొన్నారు.

అమరావతి నిర్మాణాభివృద్ధికి విరాళాలివ్వాలి

బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి

అంబుల వైష్ణవి

ప్రజాశక్తి - ముదినేపల్లి

అమరావతి నూతన నిర్మాణానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ పదేళ్ల నవ్యాంధ్ర చరిత్రలో గత ఐదేళ్ల పాలనలో దాదాపు 30 ఏళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లి రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడిందన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందుకోసం చేయి చేయి కలుపుదాం... స్వర్ణాంధ్రను సాధిద్దాం అనే నినాదంతో ఆంధ్ర ప్రదేశ్ అమరావతి నిర్మాణ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ రూ.116 విరాళాన్ని సిఆర్‌డిఎ ఖాతాలో జమ చేస్తారని ఆశిస్తున్నామన్నారు. అంతేకాకుండా యువత, ప్రజలు తమ ఆర్థిక స్తోమతను బట్టి విరాళాలు అందించి ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో పాలు పంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. చెక్కులను కమిషనర్ సిఆర్‌డిఎ విజయవాడ పేరు మీద పంపించవచ్చని వైష్ణవి తెలిపారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - ముసునూరు

మండల కేంద్రమైన ముసునూరు రెవెన్యూ కార్యాలయం దగ్గరలో గుడిసెలు వేసుకుని గత 20 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 20 ఏళ్ల నుంచి కరెంటు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కనీసం ప్రభుత్వ అధికారులు తాగునీరు, విద్యుత్ సరఫరా అందించడం లేదన్నారు. అధికారులు స్పందించి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ వెంకటరమణకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాస్, నాయకులు పోటూరు శ్రీనివాసరావు, కంచర్ల రమేష్, కంచర్ల శివప్రసాద్, శ్రీను, పేరిచర్ల వెంకన్న, వెంకటేశ్వరరావు, పంజుగల వెంకటేశ్వరరావు, వెంకన్న, జూటూరు జమలయ్య, మంగమ్మ, నక్క రామాయమ్మ, పేరిచర్ల నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వద్ద ధర్నా చేస్తున్న లబ్ధిదారులు, సిపిఎం నేతలు

ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్

మండలంలోని భూదేవిపేట గ్రామంలోని కస్తూరిబా బాలికల ఆశ్రమ పాఠశాలకు వేలేరుపాడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు బడిగంటి లక్ష్మణరావు కుమారుడు బడిగంటి కృష్ణ సుమారు రూ.20 వేల విలువైన ఇన్వెటర్‌ను అందించారు. హెచ్ఎం అరుణ జ్యోతికి అందించారు. బడిగంటి కృష్ణను హాస్టల్ ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు, మండల ప్రజలు అభినందించారు.

వికలాంగులకు చేయూత

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నడవలేని వృద్ధులకు, వికలాంగులకు వీల్ చైర్, వాకింగ్ స్టాండ్, చేతి కర్రలను అందించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు అమృతల రంగా మాట్లాడుతూ ఎన్‌టిఆర్ నగర్‌కు చెందిన గడ్డం రాంబాబు జ్ఞాపకార్థం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాలాజీ నగర్ నివాసి శ్రీనివాసరావుకు వాకింగ్ స్టాండ్, ఎల్-4 కాలనీ నివాసి మల్లికార్జునరావుకు వీల్ చైర్, చేతికర్రలను అందించామని తెలిపారు. గతంలో రోటరీ క్లబ్ ద్వారా గెడ్డం రాంబాబుకు వీల్ చైర్ అందించామని, రాంబాబు మృతి చెందడంతో మరొక వికలాంగ యువకుడు మల్లికార్జునకు అందించినట్లు తెలిపారు. డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు నేలపోలు ప్రభాకరరావు, అధ్యక్ష కార్యదర్శులు కె.లక్ష్మణరావు, పఠాన్ బాజీ, ఉపాధ్యక్షులు ఎల్.శ్రీనివాస్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ స్లీవజోజికి సన్మానం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జంగారెడ్డిగూడెం తహశీల్దార్ కె.స్లీవజోజిని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా స్లీవజోజిని జెసి సన్మానించి మెమెంటో పొందించారు.

జనసేనలోకి వైసిపి జెడ్‌పిటిసి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం జెడ్‌పిటిసి పోల్నాటి బాబ్జి జనసేనలోకి చేరారు. ఆయనను డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి

ఘనంగా మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు

నూజివీడులో...

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రక్షాళన దిశగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులో ఎస్ఆర్ఆర్. బాలుర పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడారు. ఎస్ఆర్ఆర్ పాఠశాల మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. విద్యార్థులకు బాస్కెట్ బాల్, ఫుడ్ బాల్ , వాలీ బాల్, క్రికెట్, క్యారమ్స్ తదితర క్రీడలకు సంబంధించిన క్రీడాపరికరాలను అందిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

ఏలూరు స్పోర్ట్స్ : కొవ్వలి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏలూరు సిటీ : నగరంలోని కస్తూరిబా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈదర సుబ్బమ్మా దేవి నగర పాలకోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి పాల్గొని మాట్లాడారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించే ఇద్దరు విద్యార్థులు ఉన్నత చదువులు చదివేంతవరకు తాను అండగా ఉంటానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఇడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి పాల్గొన్నారు. ఏలూరు రూరల్ మండలం మానూరు గ్రామంలో తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. గురు శ్రీ కాటం బల్తాజార్ రూ.1500, బోడె ప్రసాద్ రూ.వెయ్యి అందించారు.

దెందులూరు : పెదపాడు మండలం తాళ్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్ మీట్ సమావేశానికి జాయింట్ కలెక్టరు పి.ధాత్రిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మమేకమయ్యారు. వంటశాలను, ఆహార నాణ్యతను పరిశీలించారు.

చింతలపూడి : విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ కోరారు. మండలం హయగ్రీవా పాఠశాల, చింతలపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలలో గురువారం నిర్వహించిన తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువు ఒక్కటే మార్గమన్నారు.

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం బాలుర హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.సోమశేఖర్ మాట్లాడారు. సిటీ కేబుల్ ఎమ్‌డి పాలపర్తి శ్రీను, ఎంఇఒ-1 రాముడు, జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, ఎంఇఒ- 2 రాములు, ఎస్ఎంసి ఛైర్మన్ నారాయణ పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జంగారెడ్డిగూడెంలో రామచంద్ర కాలేజీ, ప్రభుత్వ గురుకుల పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే జంగారెడ్డిగూడెం సిఐ ఎంవి.సుభాష్, ఎస్ఐ జబీర్ పాల్గొన్నారు. రూరల్ మండలంలోని శ్రీనివాసపురంలో నిర్వహించిన కార్యక్రమానికి డిఎస్‌పి యు.రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గత విద్యా సంవత్సరంలో 500 మార్కులకు పైగా సాధించిన 15 మందిని సత్కరించారు. డిఎస్‌పిని పాఠశాల యాజమాన్యం, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శేషు సత్కరించారు.

కుక్కునూరు : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ సమావేశం విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు మాట్లాడారు. టిడిపి మండలాధ్యక్షుడు మొలిశెట్టి నాగు మాట్లాడుతూ కళాశాల అవసరాలను తీరుస్తామని, జనసేన మండలాధ్యక్షుడు మొలిచెట్టి యుగంధర్ మాట్లాడుతూ వంటషెడ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.



చింతలపూడిలో...

కొయ్యలగూడెం : మండలంలోని కనకాద్రిపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఎంపిపి గంజిమాల రామారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈడూరి రాజకుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రగతి నివేదిక కార్డులు ఎంపిపి రామారావు అందించారు. అనంతరం విద్యార్థులతో మొక్కలు నాటించారు.

మండవల్లి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ సుధాబత్తుల విజయకుమాం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం పాఠశాలలో స్టేజి ఏర్పాటు చేసిన ఎఎంసి మాజీ ఛైర్మన్ వీర్రాజును మానవత స్వచ్ఛంద సంస్థ నెక్స్‌జెన్ అధినేత కొండ్రెడ్డి సత్యనారాయణతో పాటు పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల తల్లులను సత్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

ముదినేపల్లి : ముదినేపల్లి జెడ్‌పి హై స్కూల్ జరిగిన కార్యక్రమంలో టిడిపి నియోజవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, ఎపి టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్, ఎంపిడిఒ వై.రామకృష్ణ, గ్రామ సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ, ఎస్ఎంసి ఛైర్మన్ ఊసల గాలిబాబు, గ్రోవెల్ వైస్ ప్రెసిడెంట్ జివి.సత్యనారాయణ, ముదినేపల్లి డిసి వైస్ ఛైర్మన్ హనుమర పేర్నీడు, పాఠశాల హెచ్ఎం వై.విజయ్‌కుమార్ పాల్గొన్నారు. అల్లూరులో జరిగిన కార్యక్రమంలో దావు నాగరాజు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : జీలుగుమిల్లి, కామయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన సమావేశాల్లో ఎంఇఒలు కె.శ్రీనివాస్, ఎస్.బుచ్చయ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు..

చాట్రాయి : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించారు. తుమ్మగూడెం బిల్డింగుగూడెం దళితవాడలోని ఎంపిపి పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంపా వెంకట్రావు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

ముసునూరు : మండలంలోని 16 గ్రామాల్లోని పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించారు. గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ కె.లక్ష్మీకుమారి, వేంపాడు మేజర్ డిసి ఛైర్మన్ రాపర్ల బాలకృష్ణ పాల్గొని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం పరిశీలించారు. టిడిపి మండలాధ్యక్షులు గద్దె రఘుబాబు, సర్పంచి కొండేటి విజయలక్ష్మి, ఉప సర్పంచి తోట శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కొండేటి బాబి, నక్క యోహన్, గార్లపాటి నరసింహారావు, గద్దల మోహనరావు, మెదరమెట్ల సురేంద్ర, కొల్లి గంగారం పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : కొయ్యలగూడెంలోని జెడ్‌పిహెచ్ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించచారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరయ్యారు.

ఆగిరిపల్లి : ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపిడిఒ బి.భార్గవి హాజరయ్యారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు ఎన్.వేణు, ప్రధానోపాధ్యాయురాలు పి.పుష్పలత, ఎంఇఒ-2 కె.ఆనంద్‌కుమార్, విద్యా కమిటీ ఛైర్మన్ ఎ.నరేష్ పాల్గొన్నారు.

కలిదిండి : స్థానిక శ్రీ సుగుణ జూనియర్ కళాశాలలో ఆటల పోటీలు నిర్వహించి మొక్కలు నాటారు. కరస్పాండెంట్ కె.రాజమణి బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ టివి.వెంకటేశ్వరరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. తడినాడ అల్లూరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. హెచ్ఎం జివి.రమణ, సర్పంచి తాడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేలేరుపాడు రూరల్ : కెజిబివి ఆశ్రమ పాఠశాల, గిరిజన బాలుర బాలికల ఆశ్రమ పాఠశాలతో పాటు మండలంలోని 55 ప్రభుత్వ బడుల్లో కార్యక్రమం నిర్వహించారు. వేలేరుపాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టిడిపి మండలాధ్యక్షులు అమరవరపు అశోక్, తదితరలు పాల్గొన్నారు.

టి.నరసాపురం : టి.నరసాపురం, తిరుమలదేవిపేట, రాజుపోతేపల్లి, కె.జగ్గవరం, తదితర పాఠశాలల్లో ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసారు.

పోలవరం : మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ఇతర ప్రాథమిక పాఠశాలలు, ప్రయివేటు పాఠశాలలు, సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్, కమ్మరగూడెం పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సోబ్బన రాజశేఖర్ బాబు మాట్లాడారు. పట్టిసీమ, కొత్తపట్టిసీమ, గూటాల, ఎల్ఎన్‌డిపేట, చేగొండపల్లి, ఇటుకలకోట గ్రామాల్లో పేరెంట్స్ డే నిర్వహించారు.

ఐఎస్.జగన్నాథపురంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలోని ఐఎస్.జగన్నాథపురంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపాలపురం ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు లంక సత్యనారాయణ, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, దేవరపల్లి వీరాస్వామి చౌదరి, ఏపూరి దాలయ్య, పోలిన శ్రీనివాస్, పార్టీ గ్రామ అధ్యక్షులు ముత్తింటి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మాట్టపర్తి రూపేష్ కుమార్, రేగంటి రాంబాబు పాల్గొన్నారు.

కచ్చా డ్రెయిన్లలో పూడికతీత

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని గురజ ఎస్‌టి కాలనీలో కచ్చా డ్రెయిన్ల పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామంలోని ఎస్‌టి కాలనీలో అన్ని కచ్చా డ్రెయిన్లలో పేరుకుపోయిన మట్టి పూడికను జెసిబితో బయటకు తీస్తున్నారు. ఈ కాలనీలో కచ్చా డ్రెయిన్లు పూడికపోవడంతో వర్షపు నీరు పారుదల లేక కాలనీలోని నీరు రోడ్లపైకి వచ్చి చేరుతుంది. దీంతో కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించేందుకు సర్పంచి ఎం.సరస్వతి ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఈ పనులను సర్పంచి సరస్వతితో పాటు పంచాయతీ కార్యదర్శి హారిక పర్యవేక్షించారు.

పనులను పర్యవేక్షిస్తున్న కార్యదర్శి హారిక

హుండీ ఆదాయం లెక్కింపు

జంగారెడ్డిగూడెం : గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపును దేవాదాయ ధర్మదాయశాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ వి.సురేష్‌కుమార్ పర్యవేక్షణలో గురువారం నిర్వహించారు. 75 రోజులకు రూ.11,35,112 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కలగర శ్రీనివాస్ తెలిపారు. ఈ హుండీ ఆదాయం లెక్కింపులో విజయవాడ, ఏలూరు, రిటైర్డ్ ఎంప్లాయాస్, కామయ్యపాలం, పుట్లగట్లగూడెం, సేవాసంఘం వారు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పెరిచర్ల జగపతి రాజు, వాసవి సాయి నగేష్, ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

ద్వారకాతిరుమల : ద్వారకా తిరుమలలోని సాయిబాబా ఆలయం గురు పౌర్ణమి సందర్భంగా గురువారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సుమారు రెండు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబాను యాత్రికులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపకులు పుప్పాల మురళి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

భార్యను హత్య చేసిన భర్త

పీక కోసుకుని అతనూ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - కలిదిండి

భార్యా భర్తల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో భర్త భార్యను కడతేర్చాడు. అనంతరం అతను పీక కోసుకుని ఆపై పురుగుల మందు కూడా తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని కట్టావానిపాలెంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... మండలంలోని కట్టావానిపాలెం గ్రామానికి చెందిన భార్యాభర్తలు కట్ట పెద్దిరాజు, జయలక్ష్మిల మధ్య విభేదాలు చెలరేగాయి. ఈ క్రమంలో ఈ నెల 9వ తేదీ రాత్రి పది గంటల సమయంలో పెద్దిరాజు జయలక్ష్మిని కత్తితో నరికి హత్య చేశాడు. అనంతరం గురువారం ఉదయం ఇంటి వద్దనే అతను పీక కోసుకుని, ఆపై పురుగుల మందు కూడా తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన బంధువులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం కైకలూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఏలూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్

మండలంలోని రాళ్లపూడి (బండ్లబోరు) గ్రామం వద్ద గురువారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. బొర్రంపాలెం గ్రామానికి చెందిన ఏసుబాబు రెడ్డిగూడెం రైస్ మిల్లులో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో అతను గురువారం తన పనులు ముగించుకుని బైక్‌పై వ్యక్తిగత పనుల నిమిత్తం వేలేరుపాడు బయలుదేరాడు. తిర్లాపురం గ్రామానికి చెందిన చిన్న దుర్గయ్య రాళ్లపూడి గ్రామం వైపు వెళ్తుండగా రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇరువురిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి 108 వాహనంలో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు
ఇ.పి.నెం. 28/2024 ఇన్ ఒ.ఎస్.నెం. 47/2019

బిట్వీన్ :
పద్మనాభుని కిరణ్మయి ...డిక్రీహోల్డర్
మరియు
మల్లెంపల్లి లక్ష్మి మరియొకరు ...జడ్జిమెంట్‌డెటార్స్

డిక్రీహోల్డర్ దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల ఇ.పి వారంటు గ్రంధములో 1వ జడ్జిమెంటు డెటార్ అయిన మల్లెంపల్లి లక్ష్మి, W/o. గోపాలరావు, డోర్ నెం. 4-17, బాపిరాజుగూడెం, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా వారికి పై కోర్టులో **ది. 04-08-2025 తేదిన ఉదయం గం. 10:30 ని॥లకు** వాయిదా అయి ఉన్నది. సదరు తేదిన పై కోర్టులో స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా కాని హాజరయి తమ ఆక్షేపణలు తెలియ పర్చుకొనవచ్చును. లేని ఎడల సదరు ఇ.పి తమ పరోక్షమున విచారణ చేయుదురని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
ఏలూరు — అడ్వకేట్లు, ఏలూరు
ది. 03-07-2025 — ఏలూరు జిల్లా

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ (సీనియర్ డివిజన్) జడ్జి కోర్ట్, తాడేపల్లిగూడెం
I.A.No. 787/2024 in O.S.No. 37/2018

Between:
శీలంశెట్టి ఆదినారాయణ ...పిటిషనర్/ప్రతివాది
And
శీలం శ్రీనివాసరావు ...రెస్పాండెంట్/వాది

శీలం శ్రీనివాసరావు,
S/o. సూర్యనారాయణ, వయస్సు 42 సం॥లు,
D.No. 6-8-1-3, కొడేటి వారి స్ట్రీట్, ఓల్డ్ టౌన్, పాతూరు, 10th వార్డు, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో వాదికి ఎన్నిసార్లు పిటిషన్ నోటీసు పంపినను తీసుకొనకుండ Avoid చేయుచున్నందున Substitute సర్వీస్ ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు యిచ్చి **ది. 15-07-2025 వ సం॥రం తేదీకి** వాయిదా వేసి యున్నారు. కావున మీరు వాయిదా రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు పై నెంబరు పిటిషను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పుట్టా వేణుగోపాల చౌదరి
తాడేపల్లిగూడెం — అడ్వకేట్, తాడేపల్లిగూడెం
ది.05-07-2025 — సెల్ నెం: 93469 60767

ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), పాలకొల్లు వారి కోర్టులో
E.P.No. 8/2023 in O.S.No. 212/2021

Between:
DHr: అద్దాల రాధకృష్ణ, తండ్రి: వెంకటేశ్వరరావు, బిజినెస్, ఆచంట గ్రామం, ఆచంట మండలం, ప॥గో॥జిల్లా.
Vs
JDr: సలాది సత్తిరాజు, తండ్రి: కృష్ణారావు, బిజినెస్, కరుగోరుమిల్లి గ్రామం, ఆచంట మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు గ్రంథంలో మీకు ఎన్ని పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక అందుకోక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 06-08-2025 వ సం॥రం తేదీకి** వాయిదా అయివున్నది. కాబట్టి **ది. 06-08-2025 వ సం॥రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీ అభ్యంతరములు స్వయంగా గానీ, మీ అడ్వకేట్ గారి ద్వారా గాని మీ వాదన తెలియజేయవలసిందిగా కోరుచున్నాను. లేని యడల సదరు పై నెంబరు గ్రంథముని మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డి. సుబ్రహ్మణ్యం
పాలకొల్లు — అడ్వకేట్, పాలకొల్లు
ది.05-07-2025 — సెల్ నెం: 98491 73674

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), భీమవరం వారి కోర్టులో
O.S.No. 135/2022

బిట్వీన్ :
ఇందుకూరి సునీల్ గౌతమ్ @ ఇందుకూరి సునీల్ గౌతమ్ వర్మ ...వాది
మరియు
పెన్మత్స వెంకట కృష్ణంరాజు ...ప్రతివాది

ప్రతివాది: శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు, S/o. లేట్: రామచంద్రరాజు, పెద లోగిళ్ళు, మొగల్లు, పాలకోడేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు గ్రంధములో ప్రతివాది అయిన శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు గార్కి శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **ది. 21-08-2025 వ సం.రం తేదీకి** వాయిదా అయి వున్నది. కావున ప్రతివాది అయిన శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు గారు **ది. 21-08-2025 వ తేదిన ఉదయం గం. 10:30 ని॥లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియ చేసుకొనవలెను. లేని యడల సదరు ప్రతివాది అయిన శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు గారిని పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
ప్రదేశం: భీమవరం — వాది తరపు అడ్వకేట్ భీమవరం
ది. 10-07-2025 — సెల్: 98482 11102

ప్రత్యామ్నాయ దావా సమను ప్రకటన
In The Court Of Additional Civil Judge (Junior Division) cum Judicial Magistrate of First Class, Palakol
O.S.No. 39/2022

Between:
కొర్రా మునేశ్వరరావు ...వాది
Vs
మెట్ల రాజా ...ప్రతివాది

ప్రత్యామ్నాయ దావా సమను అమలు జరగవలసిన ప్రతివాది పేరు మరియు చిరునామా:

To: ప్రతివాది:
మెట్ల రాజా, తండ్రి: వెంకటేశ్వరరావు, R/o. 2వ వీధి, బ్రాడీపేట, పాలకొల్లు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.

శ్రీ కోర్టు వారు పిటీషను I.A. No. 170/2025 in O.S. No. 39/2022 రులో **ది. 30-06-2025 వ సం॥రం తేదీన** జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి, ఈ దావాలో మీ హాజరుకై వాయిదా **ది. 25-07-2025 వ సం॥రం తేదీ** అయినందున, ఈ తేదీన **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పై తెల్పిన కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరయి మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకోవచ్చును. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధము జరుపబడును.

(శ్రీ కోర్టు వారు ఉత్తర్వులననుసరించి)

చెరుకూరి మురళీధరరావు
పాలకొల్లు — Advocate-Enroll.AP.No. 437/1984
ది.05-07-2025 — పాలకొల్లు-534260
సెల్ నెం: 99482 22515

IN THE COURT OF 7th ADDITIONAL DISTRICT JUDGE ELURU
E.A.No.38/2025 in E.P.No.17/2024
O.S.No. 59/2016

Between:
Bala Veera Venkata Satyanarayana ... Decree-Holder
And
Jupalli Seetharama Rao & Co
And others ...Judgement-Debtors

NOTICE

5. Smt. Jupalli Anuradha, Wife of Seetharama Rao, Business, D.No. 45-B, Allasani Peddanna Veedhi, Ashok Nagar, Eluru. EJCJ.

Whereas the Decree-Holder filed E.A.No. 38/2025 to implead the proposed Parties 1 to 6 as LR of the 3 & 6 JDRs. The Honourable court order notice to 5th respondent in the above E.A.
Whereas as the notice addressed to the 5th respondent in the above E.A. not be served as last known address and the notice could not be served;
Whereas the Honorable court ordered notice to 5th respondent in the above E.A. by substituted service by way of publication.
You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on 11-07-2025 at 10-30 A.M and state your objections if any. Lest the Execution petition will be decided ex-parte.
(As per court orders)

DEVULAPALLI SRIRAM
DEVULAPALLI KRISHNA SASTRY
Eluru — Advocate,
Date: 07-07-2025 — Eluru

డాక్యుమెంట్ పోయినది

వేగివాడ సెంటర్ వద్ద ఒరిజినల్ సేల్ డీడ్ పోయినది. పేరు: వున్నమదల శ్యాం ప్రసాద్, తండ్రి: వున్నమదల కోటయ్య, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.**1681/1985**, కాజా గ్రామము, మంగళగిరి (సబ్ రిజిస్ట్రారు) గుంటూరు జిల్లా. డి నెం: **129రు, 137-2B, 137-2F** ఖాళీ ప్లాటు విస్తీర్ణము 1192 చ॥ గజాలు గల ప్లాటు, పోలీసుశాఖచే కోరబడిన విధముగా ఈ ప్రకటన చేయటమైనది.

వి. శ్యాం ప్రసాద్
సెల్ నెం: 99498 11954

ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), పాలకొల్లు వారి కోర్టులో
I.A.No. 363/2024 in O.S.No. 171/2016

Between:
పిటిషనర్: గెద్దాడ ఉమా మహేశ్వరరావు అండ్ అనథెర్
Vs
రెస్పాండెంట్స్: కేతా భారతి అండ్ అథర్స్
ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్/ప్రతివాదులు:
R.6. కట్ట పార్వతి, D/o. గుడాల సత్యనారాయణమ్మ, ఇలపకుర్రు గ్రామం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
R.7. గంగ భవాని, D/o. గుడాల సత్యనారాయణమ్మ, ఇలపకుర్రు గ్రామం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు గ్రంధంలో 4వ ప్రతివాది చనిపోయినందున మిమ్ములను ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్ గా చేర్పించమని మీకు ఎన్ని పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక అందుకోక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 21-07-2025 వ సం॥రం తేదీకి** వాయిదా అయివున్నది. కాబట్టి **ది. 21-07-2025 వ సం॥రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీ అభ్యంతరములు స్వయంగా గానీ, మీ అడ్వకేట్ గారి ద్వారా గాని మీ వాదన తెలియజేయవలసిందిగా కోరుచున్నాను. లేని యడల సదరు పై నెంబరు గ్రంధముని మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డి. సుబ్రహ్మణ్యం
పాలకొల్లు — అడ్వకేట్, పాలకొల్లు
ది.05-07-2025 — సెల్ నెం: 98491 73674

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE WEST GODAVARI, ELURU
A.S.No.65/2024

Between:
Nallamothula Naga Venkata Satya Srinivasa Rao & others ... APPELLANTS
And
Erla Naga Venkata Satyavathi
And others ... RESPONDENTS

NOTICE

8. Nallamotula Venkateswararao, S/o. Lakshmayya, RTC. Conductor, R/o. Guravayagudem, Jangareddigudem Mandal, W.G. District.
9. Nallamotula Satyanarayana, S/o. Laksnalah, Superintendent, DEO Office, Eluru of W.G. District. 9989108476
14. Parasaram Venkata Ratna Seetharamnjaneyulu, Son of Ratnamacharyulu Pujari, Kamavarapukota Village and Mandal.
Whereas the Appellants filed appeal against the Decree and Judgement in O.S.No.308/2015 on the file Principal Civil Judge (Senior Division) Eluru dated 12-12-2023. The Honourable court order notice to respondents in 8 & 9 in the above appeal.
Whereas as the notice addressed to the respondents 8 & 9 in the above Appeal could not be served as last known.
Whereas the Honorable court ardered notice to respondents 8 & 9 in the above Appeal by substituted service by way of publication.
You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on 31-07-2025 at 10-30 A.M and state your objections if any. Lest the Appeal will be decided ex-parte.
(As per court orders)

DEVULAPALLI KRISHNA SASTRY
Eluru — Advocate,
Date: 07-07-2025 — Eluru

IN THE COURT OF THE 7th ADDITIONAL DISTRICT JUDGE ELURU
A.S.No.30/2024

Between:
Mulpuru Srikrishna Vasudeva Vara Prasada Rao ... APPELLANT
Vs
Vegunta Dhanalakshmi
& others ... RESPONDENTS

NOTICE

2. Vegunta Srinivasa Rao, Son of Late Vegunta Purnachandra Rao. Employee, D.No. 1-26, H/o. Appannaveedu Village, Grampanchayat, Pedapadu Mandal.
3. Vegunta Niranjana Rao, Son of Late Vegunta Purnachandra Rao. Employee, D.No. 1-26, H/o. Appannaveedu Village, Grampanchayat, Pedapadu Mandal.
4. Vegunta Rama Krishna Rao, Son of Late Vegunta Purnachandra Rao. Employee, D.No. 1-26, H/o. Appannaveedu Village, Grampanchayat, Pedapadu Mandal.
Whereas the Appellant filed appeal against the order and Decree Dated 28-02-2022 passed in I.P.No.13/2015 on the file of Additional Senior civil Judge, Eluru. The Honourable court order notice in the above appeal to the respondents 2 & 4.
Whereas as the notice addressed to the respondents 2 & 4 in the above Appeal could not be served as last known address and the notice could not be served;
Whereas the Honorable court ardered notice to the respondents 2 & 4 in the substituted service by way of publication;
You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on 24-07-2025 at 10-30 A.M and state your objections if any. Lest the Appeal will be decided ex-parte.
(As per court orders)

DEVULAPALLI SRIRAM
DEVULAPALLI KRISHNA SASTRY
Eluru — Advocate,
Date: 07-07-2025 — Eluru